వడివడిగా.. పురోభివృద్ధి దిశగా

- రాజంపేట అభివృద్ధికి చిత్తశుద్ధితో పనులు
- రోడ్ల అభివృద్ధికి సర్కార్ రూ.2కోట్ల నిధులు
- రూ.2కోట్లతో మెడికల్ హెల్త్ సెంటర్లు
- తాగునీటి సమస్య తీర్చేందుకు 12 ఫిల్టర్లు



రాజంపేట పురపాలక సంఘం కార్యాలయం

రాజంపేట : రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పట్టణాభివృద్ధి పురోభివృద్ధి దిశగా అడుగులు వేసింది. మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను శరవేగంతో చేపట్టారు. పట్టణాభివృద్ధికి రూ.100 కోట్లతో ప్రణాళికలను సిద్ధం చేసి డీపీఆర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేశారు. మున్సిపాలిటీ పరంగా కేటాయించిన నిధులతో పలు అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టారు.

ట్రాఫిక్ సిగ్నల్..

పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. పాత బస్టాండు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటంతో పురపాలక సంఘం నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసింది. ఫలితంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ జరుగుతోంది.

రూ.2 కోట్ల సీసీరోడ్లు..

రాజంపేట పట్టణంలో రూ.2.కోట్లతో సీసీ రోడ్లు నిర్మితం చేశారు. 29 వార్డులలో సిమెంట్ రోడ్డు లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ సీసీ రోడ్డు వేశారు. పట్టణంలో వార్డుల పరిధిలో రోడ్డు సమస్య లేకుండా రూ.2కోట్లతో వార్డులలో రోడ్ల సౌకర్యం కల్పించారు.

రూ.2కోట్లతో హెల్త్ సెంటర్లు..

పట్టణ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ.2కోట్లతో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారు. రాజంపేట బైపాస్ రహదారిలో హెల్త్ సెంటర్ నూతనంగా నిర్మించారు. అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే బలిజపల్లెలో మరో హెల్త్ సెంటర్‌ను నూతనంగా నిర్మించారు. పట్టణంలో ఎటు వెళ్లినా వైద్యం అందేలా హెల్త్ సెంటర్లను తీసుకొచ్చారు.

తాగునీటి ఎద్దడి నివారణ కోసం 10బోర్లు, మోటార్లు

పట్టణంలో 13 సచివాలయాల పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు 10 బోర్లు, మోటార్లు ఏర్పాటు చేశారు. వేసవిలో ముందు జాగ్రత్తగా పురపాలక సంఘం నిధులతో నిర్మితం చేశారు. అలానే పట్టణ నీటి అవసరాలకు అనుగుణంగా అన్నమయ్య డ్యాంలో 12 ఫిల్టర్లు వేశారు. మహానేత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో పట్టణానికి మంచినీటి సమస్య రాకుండా అన్నమయ్య డ్యాం ద్వారా మంచినీటి సరఫరా చేసే విధంగా భారీ నీటిపథకాన్ని తీసుకొచ్చారు. ఆ పథకంలో భాగంగా డ్యాంలో ఎంతటి కరువు వచ్చిన తట్టుకునేలా అదనంగా 12 ఫిల్టర్లు వేసి తద్వారా నీటిని అందచేస్తున్నారు. నీటి సమస్య లేకుండా పట్టణంలో పురపాలకమండలి చర్యలు తీసుకుంది.


పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణం


అన్నమయ్య డ్యాంలో తాగునీటి కోసం వేసిన ఫిల్టర్లు


తాగునీటి ఎద్దడి రాకుండా వేసిన బోర్లు

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

సిద్దవటం : ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎస్‌ఐ పెద్ద ఓబన్న తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని పోలీసు స్టేషన్ నుంచి ప్రధాన రహదారి గుండా ఎగువపేట, దిగువపేట వరకు గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల్లో భాగంగా ఓటర్లను మభ్య పెట్టేలా మద్యం, డబ్బులు పంపిణీ చేసి ప్రలోభాలకు పాల్పడితే ఆయా పార్టీ నాయకులపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

నేడు ఈటమాపురంలో ప్రచారం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని ఈటమాపురం పంచాయతీలో నేడు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి తెలిపారు. కావున మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ధర్మకర్తలు

రాజంపేట రూరల్ : ఉభయ జిల్లాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని భువనగిరిపల్లి వద్ద నున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 తేదీ గణపతి పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అదే రోజు రాత్రి ధ్వజారోహణం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. నృసింహస్వామి జయంతిని పురస్కరించుకొని 22వ తేదీ వేకువజామున అభిషేకాలతో జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 23 తేదీ ఉదయం అభిషేకాలు నిర్వహించి రాత్రికి గరుడసేవ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 24వ తేదీ ఉదయం అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణం జరుపనున్నట్లు పేర్కొన్నారు. పోస్టర్ల ఆవిష్కరణలో ధర్మకర్తలు పూల హరిప్రసాద్, కావేరిగారి వెంకటరమణ, కంబాయిగారి సుబ్బనరసింహులు, నామాల రాజశేఖర్, ఎంఎల్ నరసయ్య, కొమ్మూరు సుబ్బనరసయ్య తదితరులున్నారు.

ఫ్యానుకు ఓటేసి పథకాలు కొనసాగించండి


ప్రజలకు పథకాలను వివరిస్తున్న సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి తదితరులు

పుల్లంపేట : ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని రైల్వేకోడూరు సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్‌లు పేర్కొన్నారు. గురువారం అప్పారాజుపేట గ్రామ పంచాయతీలో మండల కన్వీనర్ ముస్తాక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే జగనన్న పథకాలు యథావిధిగా వలంటీర్ల ద్వారా ఇంటి వద్దనే పొందవచ్చన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వారికే మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవని చెప్పారు. ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, వలంటీర్లను నియమించి అర్హతే ప్రామాణికంగా కులమతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. విద్యకుతోడు నాణ్యమైన, రుచికరమైన భోజన సౌకర్యాన్ని కలిపించారన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు రైతు భరోసా ద్వారా అందించడం జరిగిందన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ముద్దా రామసుబ్బారెడ్డి, ఎం.శంకర్ రెడ్డి, కుమార్ రెడ్డి, సయ్యద్ ముకరం, మడగలం శ్రీను, సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, సిద్దు, సిద్దా కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గాయపడిన విద్యుత్ కార్మికుడు మృతి


కార్మికుడు హరీష్‌ను కాపాడుతున్న ఫైర్ సిబ్బంది

రాజంపేట : పట్టణంలోని పాతబస్టాండులో పెట్రోలు బంక్ వద్ద విద్యుత్ పునురద్ధరణ నేపథ్యంలో మరమ్మతులు చేస్తుండగా గురువారం పట్టణంలోని నూనివారిపల్లెకు చెందిన విద్యుత్ అవుట్ సోర్సింగ్ కార్మికుడు ఏనుగుల హరీష్ గురువారం గాయపడ్డాడు. కరెంటు పునరుద్ధరణ తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన హరీష్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో స్థానిక ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు కాగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు అపస్మారక స్థితిలోకి వెళ్లిన కార్మికుని రాజంపేట ఫైర్ సిబ్బంది వెంటనే కాపాడే ప్రయత్నం చేశారు. అయితే హరీష్ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లుగా పేర్గొన్నట్లు సమాచారం. కాగా హరీష్ విద్యుత్ వలంటీర్‌గా సేవలందిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రలోభాలకు లొంగకండి

రాయచోటి అర్బన్ : ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల నిఘావేదిక జిల్లా కన్వీనర్, కో కన్వీనర్‌లు రాయచోటి రవిశంకర్, రెడ్డెయ్యలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎన్నికల నిఘావేదిక సభ్యుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వేయాలన్నారు. ప్రజలు నాయకుల నుంచి డబ్బు, మద్యం, బహుమతులు తీసుకోకుండా తమ ఓటుహక్కును సమర్థులైన అభ్యర్థులకు వేయాలంటూ కోరారు. సమావేశంలో సభ్యులు అప్రోజ్‌ఖాన్, చంద్రాయుడు, రమణ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయండి

రాజంపేట : పోలింగ్ కేంద్రం పరిధిలో నిర్వహించాల్సిన విధులపై రాయచోటి రోడ్డు తిరుమల కన్వెన్షన్ సెంటర్‌లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి బీఎల్‌ఓ, ఆశా వర్కర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట రిటర్నింగ్ ఆఫీసర్ టి.మోహన్‌రావు మాట్లాడుతూ బీఎల్‌ఓలు పోలింగ్ రోజున ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ముందురోజున చేయవలసిన అంశాలను వివరించారు. పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలు గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఆశా వర్కర్లు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని వైద్య సేవలందించే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో సెక్టార్ పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తీసుకురావాలన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అందరూ తమవంతు కృషి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి సమస్య తలెత్తినా మొదటగా తమ పరిధిలో ఉన్న సెక్టార్ ఆఫీసర్‌కు తెలియపరిస్తే సమస్యను పరిష్కరించగలరని తెలిపారు. ఈ సమావేశంలో రాజంపేట సర్కిల్ టికెట్ సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.


పోలింగ్ విధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వైఎస్ జగన్ మాట ఇస్తే మడమ తిప్పడు


జంగాలపల్లెలో విస్తృత ప్రచారంలో శ్రీనివాసులురెడ్డి, సుబ్బారెడ్డిలు


మోదీన్‌సాబ్‌పల్లెలో ఇంటింటి ప్రచారంలో వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్

సిద్దవటం : జగనన్న మాట ఇస్తే మడమ తిప్పకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా నేరవేరుస్తారని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్ తెలిపారు. సిద్దవటం మండలం శాఖరాజుపల్లె పంచాయతీ మోదీన్‌సాబ్‌పల్లి గ్రామంలో గురువారం వారు ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఎన్నికల నమూనా బ్యాలెట్ చూపిస్తూ ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు రాజంపేట వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు అసత్య వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి సంక్షేమం కోసం అందరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరమణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు జ్యోతి వెంకటరమణ, మల్లికార్జున, సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగాలపల్లెలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో..

మండలంలోని జంగాలపల్లె గ్రామ పంచాయతీలోని వెలుగుపల్లె, జంగాలపల్లె, కమ్మపాలెం గ్రామాల్లో గురువారం మాజీ సర్పంచ్ మునలి శ్రీనివాసులరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కె.వి.సబ్బారెడ్డిలు గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కార్యాకర్తలను వెంట పెట్టుకొని గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను అందజేస్తూ వైఎస్‌ఆర్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని, ఎంపీ అభ్యర్థి పెద్దరెడ్డి మిథున్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వారు అభ్యర్థించారు. అంతేగాకుండా నమూనా బ్యాలెట్‌లలో పార్టీ అభ్యర్థుల క్రమ సంఖ్యతోపాటు గుర్తు వివరించి, ఓటు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కలించారు. కార్యక్రమంలో మాచనూరు వెంకటసుబ్బారెడ్డి, మసలి చంద్రఓబుల్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

• జననేతకు నీరాజనం

రాజంపేటలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల నేపథ్యంలో పాల్గొన్న సభకు ప్రజలు నీరాజనాలు పలికారు. మధ్యాహ్నం మూడు గంటలకు సభ ప్రారంభమవుతుందనగా.. ఒంటిగంట నుంచే సభాస్థలి వద్ద జనాలు భారీ సంఖ్యలో తమ అభిమాన నాయకుడిని చూసేందుకు వేచివున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలో ర్యాలీగా సీఎం వైఎస్సార్ సర్కిల్‌కు చేరుకున్నారు. 15 నిమిషాల్లో సభాస్థలికి రావాల్సిన వైఎస్ జగన్ అశేష జనవాహిని ఉండటంతో గంట సమయం పట్టింది. సీఎం ప్రసంగానికి ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన లభించింది. – రాజంపేట


సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


అభిమాన నేతను మొబైల్‌తో బంధిస్తున్న యువకులు


జగన్ మామను చూసిన ఆనందంలో చిన్నారులు


సీఎం జగన్‌ను తన కూతురికి చూపిస్తున్న ఓ తండ్రి


సీఎంను చూద్దాం అంటూ పరుగు పెడుతున్న..


ఆత్మీయ నాయకుడికి అభివాదం చేస్తున్న దృశ్యం


అభిమాన నేతను చూసేందుకు చెట్టెక్కిన యువత


తమ అభిమాన నేతకు దిష్టి తీస్తున్న మహిళలు


సీఎం వైఎస్ జగన్ ర్యాలీలో పాల్గొన్న మైనార్టీ యువతులు


సీఎం ర్యాలీకి హాజరైన ప్రజలు


రాజంపేటలోని ఓ సర్కిల్‌లో సీఎం వైఎస్ జగన్ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

అభివృద్ధిలో ఆదర్శంగా
అన్నమయ్య జిల్లా కేంద్రం



- రూ.23 కోట్లతో వందపడకల ఆసుపత్రి నిర్మాణం
- నాలుగు ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలతో పేదలకు అధునాతన వైద్యం
- రూ.25 కోట్లతో రహదారుల విస్తరణలు, విద్యుత్ లైట్లు
- రూ.10 కోట్లతో నగరవనం, పార్కుల నిర్మాణాలు
- డీఎస్పీ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పక్కా భవనాల నిర్మాణాలు
- స్టేట్‌గెస్ట్ హౌస్ ఏర్పాటు
- రాయచోటి సిగలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు



రాయచోటి కడప రహదారిలోని రింగ్ రోడ్డు సర్కిల్లో సుందరంగా నిర్మాణమైన అన్నమయ్య సర్కిల్

రాయచోటి : కరువుకు నిలయంగాను, అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన రాయచోటి ప్రాంతం జగనన్న ప్రభుత్వం రాకతో అభివృద్ధితో రూపురేఖలు విస్తరించుకున్నాయి. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రణాళికలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద పలుకుబడి, అధికారుల సహకారం కలగలిపి రాయచోటి జిల్లా కేంద్రం ఏర్పాటులోనూ, అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా పూర్తి చేయించడంలో తమదైన ముద్ర వేస్తున్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లా కేంద్రాలు అన్నింటికంటే రాయచోటి కేంద్రంగా జరిగిన అభివృద్ధిని ఒకసారి పరిశీలిస్తే ఎమ్మెల్యే కృషిని ప్రశంసించక తప్పదు. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డిలు జిల్లా అభివృద్ధితోపాటు రాయచోటి పట్టణ ప్రాంత అభివృద్ధిలో కీలక భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. బాలికల విద్యాభ్యాసం ఒకేచోట ఉండేలా జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు, పీజీ కళాశాల మంజూరు చేయించారు. కేంద్రీయ విద్యాలయం కూడా త్వరలోనే మంజూరు కానుంది. క్రీడా ప్రాంగణాలు, ఆరోగ్యపరంగా ఆసుపత్రి నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, పార్కుల నిర్మాణం, రహదారుల విస్తరణలు, కూడళ్ల ఆధునీకరణ, పోలీస్, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, తాగునీరు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తదితర అభివృద్ధి కార్యక్రమాలతో రాయచోటి ప్రాంతం ఎంతో అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. ఇప్పటికే జిల్లా కేంద్రానికి అనువుగా ఉండేలా అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.



స్టేట్ గెస్ట్‌హౌస్ భవనం



వైఎస్సార్ రైతు బజారు



డీఎస్పీ కార్యాలయం భవనం



టీటీడీ కళ్యాణ మండపం



బండ్లపెంటలో అధునాతన అర్బన్ హెల్త్ సెంటర్



క్రికెట్ స్టేడియం పెవిలియన్ భవనం



వంద పడకల ఆసుపత్రి భవనం



నాలుగు వరుసల రహదారి

క్లుప్తంగా

నేడు కలికిరిలో ఎమ్మెల్యే పర్యటన

కలికిరి : పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం కలికిరిలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పత్తేగడ పంచాయతీ తెల్లగుట్టమాలపల్లి, బాలయ్యకుంటవడ్డిపల్లి, పాళెంకురవపల్లి, కొండకాయలపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. అలాగే సాయంత్రం 5 గంటలకు కలికిరిలోని అజయ్ ఫంక్షన్ హాలులో కలికిరి గ్రామ పంచాయతీలోని బూత్‌ల వారిగా జరుగు కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్‌లు, గృహసారథులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పరామర్శ

కేవీపల్లె : ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు వెళ్లి బుధవారం విద్యుదాఘాతానికి గురై తిమ్మాపురంకు చెందిన జాఫర్ మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం పరామర్శించారు. జాఫర్ సభకు వెళ్లి తిరిగి ఆటోలో ఇంటికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం



శిబ్యాల గ్రామంలోని పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి

రాయచోటి టౌన్ : ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాయచోటి రూరల్ పరిధిలోని శిబ్యాల గ్రామంలోని పోలింగ్ బూతులను ఆయన తన సిబ్బందితో కలసి పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని ఇలాంటి సమయంలో పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓటర్లు తమ ఓటును ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంతాపం



సరోజమ్మ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ : మండలంలోని మర్రిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు, మాజీ సర్పంచ్ తుమ్మల సరోజమ్మ మృతి పట్ల పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సంతాపం ప్రకటించారు. గ్రామానికి చెందిన ఈమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. గురువారం ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని సరోజమ్మ మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రమణారెడ్డి, నాయకులు చింతల ఆనందరెడ్డి, మొర్రంరెడ్డి రామ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంధనం పొదుపు ఆదాయానికి మలుపు



బహుమతులు ప్రదానం చేస్తున్న డీఎం బి.కుమార్

పీలేరురూరల్ : ఇంధనం పొదుపు ఆదాయానికి మలుపులాంటిదని డీఎం బి.కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో గత నెలలో అత్యధిక ఇందనం పొదుపు సాధించిన ఆదర్శ ఉద్యోగులకు అభినందనసభ నిర్వహించి మాట్లాడారు. వి.యర్రయ్య మొదటి బహుమతి, ఇ.గోవిందు ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. వీరిని మిగిలిన ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ ఆదాయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం నగదు బహుమతి తోపాటు ప్రశంసాపత్రాలు అందించారు.

ఓటర్లకు సమాచార రశీదును అందించాలి

రామాపురం : ఎన్నికల అధికారులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించిన ఓటరు సమాచార రశీదులను ఆయా ఓటర్లకు వెంటనే అందించాలని మండల ఎన్నికల అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎల్‌ఓల పరిధిలోని ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన ఓటరు సమాచార రశీదును ఇదివరకే బీఎల్‌ఓలకు చేరాయని, వాటిని సంబంధిత ఓటర్లకు అందించినట్లు ధృవీకరించాలని సూచించారు.

వైఎస్‌ఆర్‌సీపీకే మా మద్దతు



శ్రీకాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న వెల్డింగ్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు

రాయచోటి అర్బన్ : వైఎస్‌ఆర్‌సీపీకి రాయచోటి వెల్డింగ్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. అసోసియేషన్ నేతలు గురువారం రాత్రి వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలుసుకుని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరిందన్నారు. శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో రాయచోటి అన్ని రంగాల్లోనూ అబివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. జగనన్నను మరోమారు సీఎంను చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు ప్రకటించారు. కార్యక్రమంలో జిన్నా సేవాసంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్, అసోసియేషన్ నేతలు రియాజ్, నాగసుబ్బారెడ్డి, జమాల్, సయ్యద్, సహజాద్, సయ్యద్‌బాషా, నాగార్జున, అక్రంబాషా, రహంతుల్లా, నియామత్, ఖాదర్, అక్రం, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



వైఎస్సార్‌సీపీ కండువా వేసి ఆహ్వానిస్తున్న సుదీప్‌రెడ్డి

గాలివీడు : మండల పరిధి వైఎస్సార్ కాలనీలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి మండల ఇన్‌చార్జ్ గడికోట సుదీప్‌రెడ్డి సమక్షంలో 10 కుటుంబాలకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. శంకర్‌నాయక్, మనోహర్‌రెడ్డి, షఫీలతో పాటు పలు కుటుంబాలు చేరాయి. కార్యక్రమంలో వెలిగల్లు సర్పంచ్ బాబాఫక్రుద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, మనోహర్‌రెడ్డి, మహిళా నాయకురాలు నాగేశ్వరమ్మ, యూత్ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి టౌన్ : ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీలో డిప్లమా కోర్సులో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హ్యాండ్లూం మరియు టెక్స్‌టైల్స్ అధికారి శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం బాలాజీ జిల్లా వెంకటగిరిలో ఉన్న సంస్థలో మొత్తం 53 సీట్లు, తమిళనాడులోని సేలంలో 12 సీట్లు, కర్నాటకలోని గడగ్‌లో 3 సీట్లు కాళీగా ఉన్నట్లు తెలిపారు. వీటిలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇది మూడు సంవత్సరాల డిప్లమా కోర్సు ఉంటుందన్నారు. దరకాస్తులు చేసుకోవడానికి రేపటి నుంచి జూన్ 1వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులు చేసుకునే వారు 10వ తరగతి లేదా తత్సమాన పరీక్ష పాస్ అయ్యుండాలని సూచించారు. ఓసీ/ బీసీలు అయితే 15 నుంచి 23 సంవత్సరాల లోపు వారై ఉండాలని అలాగే ఎస్సీ/ఎస్టీ వారైతే 15 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలలోపు వారు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. అలాగే లాటరల్ ఎంట్రీ ఇంటర్మీడియట్ ఎంపీసీ / ఇంటర్మీడియట్ టెక్స్‌టైల్ ఐటీఐ కోర్సుల నందు ఉత్తీర్ణులు అయిన వారికి నేరుగా డీహెచ్‌టీటీ కోర్సులో రెండవ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. మరిన్ని వివరాల కోసం ఆన్‌లైన్‌లోని వెబ్‌సైట్‌కు వెళ్లి దరకాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. www.iihtvgr.com ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం 08625-295003, 9399936872, 9866169908, 9010243054లకు ఫోన్ చేయవచ్చునన్నారు.

ఉర్దూ సాహిత్యంలో డాక్టరేట్



ఆయేషా

చిన్నమండెం : శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగానికి చెంది చిన్నమండెం మండలానికి చెందిన జి.బీబీ ఆయేషా అనే పీహెచ్‌డీ విద్యార్థిని ప్రొఫెసర్ ఎం.అమీనుల్లాహ్ మార్గదర్శనంలో 'దక్షిణ భారతదేశంలో ఉర్దూ నవలలు -1960 తరువాత' అనే అంశంపై తమ పరిశోధన గ్రంథాన్ని సమర్పించింది. యూనివర్శిటీ నిబంధనల ప్రకారం నిర్వహించిన వైవాను విజయవంతంగా పూర్తి చేయడంతో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ డాల్లానాయక్ ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. చిన్నమండెం మండలం మల్లూరులోని వ్యవసాయ కుటుంబానికి చెందిన అబ్దుల్‌కరీం, హసీనా దంపతుల ప్రథమ కుమార్తె జి.బీబీఆయేషా యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంఏ ఉర్దూ, ఎంఫిల్‌ను పూర్తి చేశారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

కలికిరి : సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉండవచ్చని కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ అన్నారు. సేంద్రియ వ్యవసాయానికి కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటలలో తెగుళ్ళ నివారణకు అధికంగా రసాయనిక ఎరువులు వినియోగించడంతో ఉత్పత్తుల్లో రసాయనిక అవశేషాలు ఉంటాయని, వీటిని తినడం వలన ఆరోగ్యానికి హాని జరుగుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు మక్కువ పెంచుకోవాలని, వివిధ రకాల కషాయాల తయారీ, వాటి ఉపయోగాలను విపులంగా వివరించారు. కేవీకే నర్సరీలోని మామిడి అంటు మొక్కలు తయారు, వర్మి కంపోస్టు తయారీ, గొర్రెలు, కోళ్ల పెంపకం యూనిట్‌లు సందర్శించి రైతులకు వివరించారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయండి

రాయచోటి అర్బన్ : ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల నిఘావేదిక జిల్లా కన్వీనర్, కో కన్వీనర్‌లు రాయచోటి రవిశంకర్, రెడ్డెయ్యలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎన్నికల నిఘా వేదిక సభ్యుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వేయాలన్నారు. సమావేశంలో సభ్యులు అఫ్రోజ్‌ఖాన్, చంద్రాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



గువ్వలచెరువులో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

రామాపురం : రాయచోటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి గెలుపు కోసం తండ్రి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి గురువారం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గువ్వలచెరువు, కల్పనాయినిచెరువు, కసిరెడ్డిగారిపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలన్నారు. రాయచోటి ప్రాతంలో నీటికి కరువుగా ఉండేదని, జిల్లా కేంద్రం ఏర్పడిన తరువాత అనేక మౌలిక సదుపాయలు కల్పించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, ఇంతియాజ్‌బాషా, మహబూబ్‌బాషా, సూరం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిలను గెలిపించుకుందామని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలుగా వారు రాయచోటి ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. జరిగిన అభివృద్ధి దాచితే దాగేది కాదన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగాలంటే వైఎస్‌ఆర్‌సీపీ ఫ్యానుగుర్తుకే ఓట్లువేసి గెలిపించాలన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండలంలోని పెద్దబిడికి గ్రామ పంచాయతీ, దేవపట్లలో గురువారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, నాయకుడు అనిరద్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ నాయక్, ఎంపీటీసీ సీతమ్మ, వైఎస్సార్ సీపీ గిరిజన నాయకులు శ్రీను నాయక్, మహేంద్ర నాయక్‌లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని నాగిరెడ్డిగారిపల్లెలో మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపాల్ నాయక్, ఆనంద నాయక్, అంగన్ వాడీ శంకర్ నాయక్, రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని మద్దిరేవుల గ్రామం, ఈడిగపల్లెకు చెందిన వెంకటరమణ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డిలు వెంకటరమణ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు అశోక్‌రెడ్డి, జేసీఎస్ మండల నాయకులు లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు రమేష్, లాల్లు యాదవ్, నాగేంద్ర బాబు, సుబ్బరాయుడులు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవీపల్లె : సంక్షేమ, అభివృద్ధి పథకాలే వైఎస్సార్‌సీపీ గెలుపునకు మార్గాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గర్నిమిట్ట, మారేళ్ల గ్రామ పంచాయతీలలోని వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలిపారు. ప్రజలకు అండగా ఉంటున్న మనకు ఓట్లు అడిగే అర్హత ఉందన్నారు. అదే పదేళ్లుగా హైదరాబాద్‌లో నివాసం ఉంటూ స్థానిక ప్రజలకు దూరంగా ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు నిండు మనస్సుతో రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, గజ్జెల శీనరెడ్డి, వెంకటరమణారెడ్డి, జయచంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేశవరెడ్డి, శ్రీనాథరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, జగదీష్, పురుషురాం, ఆంజి, రామాంజులు, చిన్నకొల్లు వెంకటరమణారెడ్డి, బలరామిరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆదరించండి

కలికిరి : ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని పత్తేగడ గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యేతో పాటు ఆయన సోదరుడు చింతల శివానందరెడ్డి, కేవీపల్లి, పీలేరు మండలాల ఎన్నికల ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పత్తేగడ పంచాయతీ పరిధిలోని కొర్లకుంట, యల్లంపల్లి, గాజులవారిపల్లి, బోయపల్లి, టి.మాదిగపల్లి, దిగువమాలపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో నవరత్నాలు ప్లస్ అమలవుతాయన్నారు. టీడీపీ బూటకపు హామీలను ప్రజలు నమ్మకూడదన్నారు. రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ పద్మజ, నాయకులు ఆఘామొహిద్దీన్, రమేష్‌కుమార్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, ఎస్టీడీ హరి, అబ్దుల్‌కలీం, జుబేర్‌అహ్మద్, ఎంఐ హనీఫ్, వెంకటపతి, ఇనాముల్లా, మహేంద్రరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

గుర్రంకొండ : రాష్ట్రంలో పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని రాజంపేట పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ నాయకులు గంటా నరహరి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని టి.రాచపల్లె పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపే నాయకులను ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధమ్మ, నాయకులు యల్లారెడ్డి, గంగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాజులవారిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కలకడలో..

కలకడ : మండలంలోని గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం చేసి ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రతి ఒక్కరికీ నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసేవారిని గుర్తుపెట్టుకోవాలని కోరారు. కె.బాటవారిపల్లె పంచాయతీలో ఎంపీపీ శ్రీదేవి, కోన సర్పంచ్ జిల్లా రాజగోపాల్‌రెడ్డి, కలికిరి మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ రవికుమార్‌రెడ్డి, కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, ఆర్ బీకే చెర్మన్ హరినాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఎంపీ బాషాఖాన్, జీవీ కిషోర్, కుమార్‌నాయుడు, కుమార్‌రెడ్డి, కెఎస్ మస్తాన్, సద్దాం, జిలానీ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



టి.రాచపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న చింతల శివానందరెడ్డి, గంటా నరహరి



కలకడ : కె.బాటవారిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి